255) ఆహిరి

ప॥ ఏమిభాగ్యముననో యిటు విచ్చేసితిగాక । వోమి నీ యవసరము వొకరికి నబ్బునా ॥

చ॥ కడు విరహినై నిన్ను గన్నుల చూచే మంటేను । వడదేరి కొలువు చావడినుందువు ।
తడవి అక్కడికైన దగ్గరేనంటే నిన్ను । యెడసి నావంటివారు ఎందరైనా వత్తురు ॥

చ॥ పక్కన నే నీకు విన్నపము సేసుకొనేనంటే । యెక్కడలేని పరాకు యెప్పుడు నీకు ।
చెక్కువట్టి తీసి నిన్ను చేతనెచ్చరించేనంటే । వెక్కసాన నట్టివారు వేవేలు గలరు ॥

చ॥ పారితెంచి నే నిన్ను బలిమి గూడేనంటే । నేరుతు రందుకు దగునెపము లెల్లా ।
కోరి శ్రీవేంకటేశుడ కూడితివి నన్నునిట్టె । యీరీతి నలమేలమంగను యిందరు చుట్టాలే ॥